పత్రికా ప్రకటన                                                                                    కాకినాడ, 27.12.2020

*పేదలందరికీ ఇళ్లు* ఓ నిరంతర ప్రక్రియ

- అర్హులైన వారు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు

- సీఎంవో ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ వెల్లడి

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి సొంత ఇల్లు అందించాలనేది గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఆ లక్ష్య సాధన కోసం నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకాన్ని అమలుచేస్తున్నారని సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిపొందడమనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి స్థల పట్టా పొందొచ్చని ప్రజలతో మాట్లాడుతూ అన్నారు. ఆదివారం జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) కీర్తి చేకూరి, కాకినాడ నగరపాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి ప్రవీణ్ ప్రకాశ్ కాకినాడ పట్టణంలో దాదాపు నాలుగు గంటల పాటు పర్యటించి వివిధ వార్డు సచివాలయాలను సందర్శించారు. ఇళ్ల స్థల పట్టా పొందడమనేది ప్రతి పేదవాని హక్కు అని, ఆ దిశగా పనిచేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయా సచివాలయాల పరిధిలో ఇళ్ల స్థలాల మొత్తం అర్హులు, పంపిణీ చేసిన మొత్తం పట్టాలు తదితర వివరాలు తెలుసుకున్నారు. వలంటీర్లను కారులో వెంట తీసుకెళ్లి, లబ్ధిదారులకు స్వయంగా పట్టాలు అందించారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అందుబాటులో ఉంచిన మూడు ఆప్షన్లపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సులో దుగ్గిరాల వారి వీధి వార్డు సచివాలయం నుంచి కొమరగిరి లేఅవుట్‌లో ప్లాట్లను చూసేందుకు వెళ్తున్న లబ్ధిదారులతో ప్రవీణ్ ప్రకాశ్ ముచ్చటించారు. మూడు ప్రత్యామ్నాయాల్లో వారు దేన్ని ఎంపిక చేసుకున్నారో తెలుసుకున్నారు. పర్యటనలో ప్రవీణ్ ప్రకాశ్ వెంట ట్రెయినీ కలెక్టర్ అపరాజితా సింగ్, హౌసింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

..................................................

..................................................

*పేదల ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ*

- కొమరగిరిలో జాయింట్ కలెక్టర్లతో కలిసి పర్యటించిన సీఎంవో ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్

ఆదివారం కాకినాడ పట్టణంలో వార్డు సచివాలయాల తనిఖీ అనంతరం సీఎం కార్యాలయ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ యు.కొత్తపల్లి మండలంలోని కొమరగిరిలోని భారీ లేఅవుట్ ప్రాంతాన్ని సందర్శించారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద పేదలకు ఇళ్ల నిర్మాణానికి జేసీ (రెవెన్యూ) డా. జి.లక్ష్మీశ, జేసీ (అభివృద్ధి) కీర్తి చేకూరి, జేసీ (సంక్షేమం) జి.రాజకుమారి తదితరులతో కలిసి ప్రవీణ్ ప్రకాశ్ భూమి పూజ చేశారు. లబ్ధిదారులతోనూ పూజలు చేయించారు. స్వయంగా ఓ ప్లాట్‌లో రాయిని పాతి, రంగులు వేశారు. జాయింట్ కలెక్టర్లతో కలిసి లేవుట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ట్రెయినీ కలెక్టర్ అపరాజితా సింగ్, కాకినాడ ఆర్‌డీవో ఏజీ చిన్నికృష్ణ, జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వీరేశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ జారీ)